శాంతకళా ఫిలిమ్స్ వారి
శాంత

నటీనటులు

అంజలి	**యన్. టి. రామారావు**
గిరిజ	గుమ్మడి
సూర్యకాంతం	రేలంగి
సురభి బాలసరస్వతి	చలం
ఛాయాదేవి	బాలకృష్ణ
సి. ఆర్ రాజకుమారి	కె. వి. యస్. శర్మ

గెస్టు ఆర్టిస్టులు :

కృష్ణకుమారి * కాంతారావు

ప్లేబాక్ :

సుశీల, జానకి, స్వర్ణలత, పి. బి. శ్రీనివాస్

పి. నాగేశ్వరరావు

దర్శకుడు :
మానాపురం అప్పారావు

టెక్నికల్ సూపర్విషన్ :
కమల్ ఘోష్

నిర్మాత :

యం. ఆర్ జయరాం

"శాంత" కథాసంగ్రహం

శాంత వయసు వచ్చినపిల్ల. కల్ల కపటం ఎరుగని చలాకీరకం. వృద్ధుడైన తండ్రితో పల్లెవాసం చేస్తూ, కష్టించి తండ్రిని పోషించుకుంటూంటుంది. రంగయ్య ఒక మోతుబరి రైతు. అతని కన్ను శాంతమీద ఎప్పటినుంచో ఉంటుంది.

ఓ రోజు రంగయ్య శాంతను ఒంటరిగా చూచి బలవంతంగా దక్కించుకోవాలని ప్రయత్నిస్తాడు. శాంత ఎదురు తిరుగుతుంది. ఆ పెనుగులాటలో శాంతను రక్షించడానికి వచ్చిన ఆమె తండ్రిని రంగయ్య బలంగా తోసివుచ్చడంచేత తలకు బలమైన గాయం తగిలి ఆ వృద్ధుడు తనువు చాలిస్తాడు. శాంతకు ఇక ఆధారం లేక ఊరువిడిచి నడిచిపోతుంది. చివరకు దయానిధి అనే ముఠా నాయకునికి చిక్కుతుంది. ఆమెను మచ్చికచేసుకొని దక్కించుకొన చూస్తాడు. అతని కుచ్ఛితాన్ని గ్రహించిన శాంత యుక్తిగా నాటకమాడి అతనినుంచి తప్పించుకుంటుంది. ఆమె రోడ్డునపడి పోతూంటే గాలివాన ప్రారంభమౌతుంది. దిక్కుతోచక ఒక చెట్టుక్రింద తలదాచుకొనచూస్తుంది. ఆ గాలివానకు చెట్టు కొమ్మ విరిగి ఆమె మీద పడగా స్పృహ తప్పుతుంది. లాయరు శ్రీనివాస్ తన కారులో పోతూ ఆమెను చూచి రక్షించి ఇంటికి తీసుకొస్తాడు.

శ్రీనివాస్‌కు, ఒకే ఒక పుత్రసంతానంతో భార్య గతించింది. ఆ కుమార్‌ను దాది రాజ్యం పెంచుతూంటుంది. ఇంటికి తీసుకురాబడిన శాంతను చూచి, కుమార్ ఆమెను తల్లిగా భ్రమించి మచ్చిక పడతాడు. ఆ బాబుతో అనుకోని అనుబంధం శాంతకు క్రమంగా కలుగుతూ వస్తుంది. ఆ అనుబంధం త్రెంచుకొని కుమార్‌కు యిక అగుపడకుండ వెళ్ళిపోవాలని ప్రయత్నిస్తుంది. శాంత - కాని....విధి ఆమెను పోనివ్వలేదు, కుమార్ వెంటబడతాడు. ఆమెకు అడుగు ముందుకు పడదు, శ్రీనివాస్ ఆమెను వారించి వివాహమాడుతాడు —

శాంత కుమార్‌ను కన్నతల్లికన్న మిన్నగా ప్రేమించి కళ్ళల్లో పెట్టుకుని కాపాడుతూంటుంది. శ్రీనివాస్ శాంతను చాలా అతీతంగా ప్రేమిస్తాడు - శాంతకు కూడ ఒక మగసంతానం కలుగుతుంది. ఆ బారసాలకు దయానిధికూడ హాజరౌతాడు. శాంతను తన భార్యగా శ్రీనివాస్ దయానిధికి పరిచయం చేస్తాడు. శాంతా దయానిధులు ఒకరి నొకరు చూచుకుంటారు. ఆమె గుండె "ఝల్లు" మంటుంది.

దాది రాజ్యంకు దయానిధి లేనిపోని ఆశలు కల్పించి శ్రీనివాస్‌కు విషం పెట్టించడానికి ప్రేరేపిస్తాడు. రాజ్యం అందుకు నిరాకరిస్తుంది. కాని దయానిధి

ఆమెను బెదిరించి ఆపనికి అంగీకరింపజేస్తాడు. ఈ ప్రయత్నాగంల్లో విషపానీయం కుమార్ త్రాగడం సంభవిస్తుంది. కుమార్ ప్రాణాలు విడుస్తాడు. ఆ నేరం శాంత మీద పడుతుంది: శ్రీనివాస్ ఉగ్రుడై ఆమెను యింటినుంచి తరిమివేస్తాడు. అసహాయురాలగు శాంతను దయానిధి మళ్ళీ దక్కించుకోవ జూస్తాడు. కాని శాంత అతనినుంచి తప్పించుకుని ప్రాణత్యాగానికి ఒక బావిలో పడాలని యుద్యుక్తురాలౌతూండగా ఒక సర్పం పడగక్రింద భీతితో ఏడుస్తూన్న ఒక పసికందును చూస్తుంది. పాపను రక్షించి తన వక్షానికి అదుముకుంటుంది. పాము పారిపోతుంది. దయానిధిచేత దగాపడి, జీవితం వృధాచేసికొని, తనవారికి దూరమై, ప్రచ్ఛన్నంగా జీవితం సాగిస్తూన్న శ్యామలకడుపు పంటే ఆ పసిపాప. తన పాపను వెతుక్కుంటూ వస్తూన్న శ్యామలను తిరిగిపోతున్న పాము కాటువేస్తుంది. శాంత పాపతో ఆచోటుకు పరుగెత్తుకుని వస్తుంది. శ్యామల తన బిడ్డను శాంతకు వప్పగించి శాశ్వతంగా కన్నుమూస్తుంది. ఆమె కిచ్చిన మాటకోసం శాంత తన ప్రాణాలు నిలుపుకుని ఆబిడ్డను పెంచుతూ ఉంటుంది. ఒక రోజు శ్రీనివాస్ ఈ పసిపాపతో శాంతను చూస్తాడు. ఆమెను అనుమానించి నిందించి పోతాడు.

శాంత పెంచిన సరోజ పట్నం కాలేజీలో చదువుతోంది. కాలేజీ వార్షికోత్సవంల్లో సరోజ నృత్యం చూచి శ్రీనివాస్ స్టేజిమీద ఆమెను ప్రసంశించి బహూకరిస్తాడు. శ్రీనివాస్ కుమారుడు వేణుకూడ తన ప్రసంశను సరోజకు ఏకాంతంగా తెలియబర్చుకుంటాడు - వేణు సరోజలు స్నేహితులుగా తిరుగుతూ, ప్రేమికులుగా మారిపోతారు. ఒకరి నొకరు వివాహం చేసుకోవాలనికూడా అనుకుంటారు.

సరోజనే వివాహం చేసుకుంటానని వేణు తండ్రికి తెలియ బరుస్తాడు సరోజను కోడలిగా స్వీకరించడం శ్రీనివాస్‌కు ఇష్టమౌతుంది. సంబంధం మాట్లాడడానికి శ్రీనివాస్ సరోజ యింటికి వస్తాడు. సరోజ తల్లిగా శాంతను ఆయింటిలో చూస్తాడు. శాంత అతని కాళ్ళమీదపడి సరోజ తన కూతురుకాదని గోలపెట్టి చెబుతుంది. శ్రీనివాస్ ఆమెను విశ్వసించకుండ ఆవేశంతో త్రోసిబుచ్చి వెళ్ళిపోతాడు. వీరిద్దరి సంభాషణ వింటూన్న సరోజ శాంతనుచేరి, తన నిజమైన తల్లిదండ్రులు ఎవరని, తన జన్మ రహస్యం తెలుపమని కోరుతుంది. శాంత నిర్ఘాంతపోతుంది. సరోజకూడ తనకు దూరమౌతుందని గొల్లున గోలపెట్టి ఏడుస్తుంది!

సరోజ తన జన్మవృత్తాంతం తెలుసుకుంటుందా?

వేణూ సరోజలకి వివాహ మౌతుందా?

శాంత స్థితి ఏమౌతుంది? —

మొదలగు విషయాలు మా వెండి తెరమీద చూచి ఆనందించండి!

* పాటలు *

—)o(—

పాట నెం.

పాడినది : పి. సుశీల అండ్ పార్టీ
వ్రాసినది : ఆరుద్ర

శాంత : గాలికెగిరేను నాపైటచెంగు
పాల బుగ్గలరంగు
లేత రోజా రంగు
నా మనసే పొంగు
గాలికెగిరే .. ఓ....ఓయ్!

శాంత : మంచెమీద సంపెంగిరెమ్మ

కోరస్: మాటలాడే అపరంజి బొమ్మ
పలుకు బంగారమే
కులుకు సింగారమే
చూసి చిరుగాలి సరాగాలాడెనే

శాంత : చిన్నారి వరిచేను వెన్నెనై చూడు
కోరస్: కన్నెయగలరేమో కాపాడుకో – కాపాడుకో ॥గాలి

శాంత : చేలమీద వాలింది మిడత
కోరస్: వాలగానె తోలింది చిలక
శాంత : గాలి చెలరేగనే చేలు తలలూచెనే
శాంత : మేను పులకించి వయారం పూచెనే
కోరస్: మేను పులకించి వయారం పూచెనే
శాంత : అందాల మిఠారి చందాలలోనా
కోరస్: చిందేనుచెలాకీ చిరునవ్వులో - చిరునవ్వులో ॥గాలి

కోరస్; పాలబుగ్గలరంగు, లేత రోజారంగు. నా మనసే పొంగు
గాలికెగిరే.... ఓ....హోయ్

పాట నెం. 2 పాడినది : పి. సుశీల

వ్రాసినది : సముద్రాల (జూనియర్)

పల్లవి : జోజో నా రాజా

1. నీ కొరకే రాగాల కోయిల
పాడు నదే జోల....జో....జో....
చిరు గాలి నిను వరించి పంపే
విరిసే పూవుల తూగుటుయ్యాల
కిన్నెర కాంతలు గారన ఊపే
ఉయ్యాలలో నీవు నిదిరించరా — ॥జోజో

2. కలలోన నిను ప్రియాన పిలిచి
జిలిబిలి సేయును జాబిలి మామ
మబ్బులతేరుల తారా జగాల
నిను స్వారి చేయించి మురిపించురా ॥జోజో

పాట నెం. 3 పాడినది : పి. సుశీల

వ్రాసినది : సముద్రాల (జూనియర్)

ఏలనో ఎందుకో।
ఎరుగరాని ఈ హాయి।
ఎన్నడూ ఎరుగనీ।
వింతలోలుకు ఈరేయి। ॥ఏలనో

1. తలపుల ఉయ్యాలలో మది ఊగునే।
మెలకువో కలో ఇది ఏదో తెలియదే। ॥ఏలనో

2. మబ్బులోని జాబిలి నీ వార్తనోయ్।
మమతలే తలంచవే నన్నే చూడవే। ॥ఏలనో

పాట నెం. 4

వ్రాసినది : కొసరాజు

పాడినది : పి. నాగేశ్వరరావు అండ్ సువర్ణలత

మ గ : అట్టు అట్టు పెసరట్టు — అహా
ఉల్లిపాయ పెసరట్టు
ఉప్మాతో జత పెట్టు - బల్
చెట్నీతోటి కలేసికొట్టు ॥అట్టు అట్టు
అబ్బబ్బబ్బబ్బబ్బా....!
దొరగార్ తయారు చేశారు
ఈ దొరసానులు రుచిచూశారు
సర్టిఫికేట్ పడవేశారు
యిటు పెర్మనెంటు నను చేసారు ॥అట్టు అట్టు

ఆ డ : అబ్బో! బలే జోరుగా వుందే వ్యవహారం!

మ గ : నిన్ను జూచి నీ అందం జూచి
చురచుర మను నీ, చూపు జూచి

ఆ డ : ఆహా! — అలాగా!

మ గ : అవును !
జోరంతా తగ్గించాను
జోహారని తలవంచాను ॥అట్టు అట్టు

ఆ డ : ఆహా! ఏం తెలివి! కూరగాయల తెలివి !

మ గ : బస్తీ మీద సవాల్!
చీపురుబట్టిన సిద్ధ హస్తుడను
గరిట బట్టిన కళాకారుడను

ఆ డ : అబ్బో! చాలా దూరం వచ్చిందే !

మ గ : ఆఁ చీపురుబట్టిన సిద్ధ హస్తుడను
గరిటబట్టిన కళాకారుడను
కూరగాయలా పనిపడతాను
కూర్చోబెట్టి తినబెడతాను ॥అట్టు అట్టు

ఆ డ : వంట ఇంటిలో బడాయి !

మ గ : అహా! ఎందుకు నీతో లడాయి!

ఆ డ : మాటలు కోటలు దాటు

మ గ : నువ్వు నేర్పిన ఆ అలవాటు
గాజుల చేతులు, కలిసి నప్పుడే
కమ్మగ కుదురును సాపాటు! ॥అట్టు అట్టు

పాట నెం. 5 పాడినది : పి. సు శీ ల
వ్రాసినది : సముద్రాల (జూనియర్)

నా పాప ఫలమో! - నా ప్రేమవరమో!
ఓపాప నిన్నేమందునే....ఓ....
నా పాప ఫలమో! - నా ప్రేమ వరమో!

1. మురిపించు ప్రేమగాథ - కానరాని మోసమై
ముగిసింది కలగా నా కథ -
కన్నీటి జాలే నీకథ! ||నా పాప

2. ఆ నాటి నాదులోపం నీ పాపమందురే
దండించు నిన్ని లోకము
విధియించు నీకు శోకము ||నా పాప

3. తలవంపులే జగాన, ఏదారి చూచినా
వడగాలి మల్లె వాడుటే - ఓ....
సుడిగాలిలోని నౌకే జీవితం – ||నా పాప

పాడినది : పి. బి. శ్రీనివాస్, జానకి అండ్ కమల
పాట నెం. 6 వ్రాసినది : సముద్రాల (జూనియర్)

మ గ : కలలోని కవితా లతా
కళలూర చేరవే నాజత
కలలోని కవితాల

తా తరికుకు, తా తరికుకు, ఝున్ ఝున్ ద్రిగ, ద్రిగ
తెయకత్తై కుకుఝుననన, ద్రిగిఝుననన, తాఝున్
తాఝున్, తిటికత గధిగినథా, తిటికత గదిగినథా
తిటికత గదిగిన థా

మ గ : నాట్యాలలో మయూరి
సంగీతవాణి వయ్యారి
నారాణి నీవేలే! ఆ....
కలలోని కవితాల

త త్తత్తా త్రక తున్ తున్, జిజికధ, తూ తళాంగు తక
త్రున్ త్రున్, తిగిధాతిగిదిగిత్తై, తిగిధాతిగిదిగిత్తై
కత్, తిగిధా తిగిదిగిత్తై, తిగిధా తిగిదిగిత్తై
తిగిధా తిగిదిగిత్తై —

1వ ఆడ : మనసార కూడనా
మనమార ఆడీ పాడేనా
నా ఆశ నీవేలే!

మ గ : కలలోని కవితా లతా

2వ ఆడ : మదురకవి రాజా రారా
మనసు కనవేర చేర :

మ గ : జత కోరు వగలా జవ్వని
నీ వెవ్వరోః....

2వ ఆడ : మదుర కవి రాజా నీలో
మనలు చెలి నోయీ - రావా!

1వ ఆడ : నా ప్రియసఖుని ఆశించ తగునాః

2వ ఆడ : నీ ప్రియుడేనని వాదించగలవాః
ససగస, నినిసని, దదనిద, మమదమ
సగస, నిసని, దనిద, మదమ, గమదని
సగసరా, సగసదా, సనిదమ. దనిదమా, దనిదమా, నిదమగమ

1వ ఆడ : ఆ........ఆ........ఆ........

2వ ఆడ : నగవులగానీ, నాట్యాల గానీ
వడకల నాసరి నీవాః

1వ ఆడ : నాట్యాలలోన, అందాలలోన
నాసాటి నీవు కాబోవులే

మ గ : (రాగం) ఆ........ఆ ...

పాట నెం. 7 పాడినది: పి. బి. శ్రీనివాస్ అండ్ జానకి
వ్రాసినది : సముద్రాల (జూనియర్)

మ గ : ఓ....వలువన్నెల పావురమా
ఈ పరుగేలనే ఈ వెరపేలనే
రావా - జతగా - రావా

ఆ డ : ఓ....నీమాయలు తెలుసునులే
నీ వలలోపల పడదీ పావురం
వగలూ - లయలూ - చాలు -

మ గ : మనసు దోచుకు పోయదవేలా —
మనసు కానుక చేయవదేలా —

ఆ డ : ఓ....నీమాయలు తెలుసునులే
నీ వలలోపల పడ దీ పావురం
వగలూ - లయలూ - చాలు

ఆ డ : తీసుకో ఇదిగో అవి మనసీయరులే యవరూ

మ గ : I see ! ఐసీ!

ఆ డ : తీయగా అతి హాయిగా హరియింతురులే మనులూ

మ గ : అబ్బో !

ఆ డ : ఓ....వలువెన్నెల పావురమా
ఈ పరుగేలనే ఈ వెరపేలనే
రావా — జతగా — గావా

మ గ : చాల జాణవె ఓ జవరాలా

ఆ డ : చాలు చాలును ఈ సరసాలూ

మ గ : ఓ....వలువెన్నెల పావురమా

ఆ డ : నీ వలలోపల పడదీ పావురం
వగలూ — లయలూ — చాలు

★

టెక్నీషియన్సు

కథ	శాంతికళా ఫిలిమ్సు యూనిట్
మాట	సముద్రాల (జూనియర్)
పాటలు	సముద్రాల (జూనియర్)
	కొసరాజు, ఆరుద్ర
మ్యూజిక్ డైరక్షను	రమేష్ నాయుడు
డైరక్టర్ అఫ్ ఫొటోగ్రఫీ	కమల్ ఘోష్
ఆర్టు డైరక్టరు	వి. వి. రాజేంద్రకుమార్, బి. ఏ.
ఎడిటింగ్	యం. సుందరం
సౌండ్	జె. సూర్యనారాయణ
సాంగ్సు రికార్డింగు	జీవా, ముకుల్ బోస్
డ్యాన్సు డైరక్టరు	ఛోప్రా
మేకప్	హరిబాబు, కె. నాగేశ్వరరావు
	పీతాంబరం
స్టిల్సు	యం. సత్యం (జైహింద్ స్టూడియో)
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ & అసోసియేట్ డైరక్టర్	పి. వి. సత్యనారాయణరావు
స్టూడియో	వీనస్, నెప్ట్యూన్, భరణి
ప్రాసెసింగ్	విజయా లేబరేటరీ

వస్తోంది!

శ్రీ కృష్ణ బాలాజి ఫిలిమ్స్‌వారి

మాయాజాల, మహేంద్రజాలములతో కూడిన

అద్భుత, సాహసోపేత జానపద

తెలుగు చిత్రం

మదనమంజరి

వస్తున్నాడు!

జేబుదొంగ (తెలుగు)

★ యమ్. జి. రామచంద్రన్

★ బి. సరోజాదేవి

★ నంబియార్